మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 10-12-2025 | సంపుటి : 14 | సంచిక :184 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 10-12-2025 | Volume :14 | Issue:184 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



# తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ప్రత్యేకతలు

**హైదరాబాద్, డిసెంబర్ 09 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యారన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడానికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టుబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యతతోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

**తెలంగాణ రైజింగ్ 2047 విజన్**

కోర్... ప్యూర్... రేర్

- 3 ట్రిలియన్ వృద్ధి లక్ష్యం.. మూడంచెల తంత్రం
- 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం. రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తుకు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్.
- రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్? 2047 డాక్యు మెంట్? ఇది రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే రోడ్? మ్యాప్?.
- తెలంగాణ రాష్ట్ర ఉజ్వల భవిత కోసం.. ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ రూపుదిద్దుకుంది.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్? తయారు చేసింది.
- నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది.
- అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది.
- ఈ డాక్యుమెంట్? తయారీలో నీతి ఆయోగ్ కీలక భూమిక నిర్వహించింది. (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్) ప్రొఫెసర్లు డాక్యువెంట్ తయారీలో పాలువంచుకున్నారు.
- వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానా లన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది.
- వీటన్నింటినీ విశ్లేషించుకుని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది.
- ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహ దపడుతుంది.
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం
- దీంతో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.
- రాష్టం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పనలో పాలుపంచుకున్నారు.



## మోదీతో సత్యనాదెళ్ల భేటీ..



**ఇంటర్నెట్ డెస్క్:** భారత ప్రధాని నరేంద్ర మోదీతో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల భేటీ అయ్యారు. ఈ మేరకు ఇండియాలో 17.5 బిలియన్ డాలర్లు(భారత కరెన్సీలో సుమారు రూ.1.5 లక్షల కోట్లు) పెట్టుబడికి హామీ ఇచ్చారు సత్య నాదెళ్ల. దేశంలో కృత్రిమ మేథసామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ ఒప్పందం కుదిరింది. కాగా, ఆసియాలో మైక్రోసాఫ్ట్ తరపున ఇదే అతిపెద్ద పెట్టుబడి అని అమెరికా సాఫ్ట్‌వేర్ దిగ్గజం పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారాయన. 'భారతదేశంలో ఏఐ అవకాశాల కోసం ఆహ్వానించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు. దేశ ఆశయాలకు మద్దతుగా మైక్రోసాఫ్ట్ 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనుంది. ఆసియాలో ఇప్పటి వరకూ ఇదే అత్యధికం. దేశంలో ఏఐ మొదటి తరానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాల ఏర్పాటుకు తోడ్పడుతుంది' అని సత్య నాదెళ్ల చెప్పారు.

సత్యనాదెళ్లతో భేటీ అవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఏఐ పరంగా.. ప్రపంచం ఇండియా పట్ల ఆశాజనకంగా ఉందన్న ఆయన.. సత్య నాదెళ్లతో దీనిపై మంచి చర్చ జరిగిందన్నారు. మైక్రోసాఫ్ట్ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేశంలోని యువత మెరుగైన ఏఐ ఆవిష్కణలు చేస్తుందని ఎక్స్ వేదికగా స్పందించారు మోదీ.

## ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా సహకరిస్తాం: - మెగాస్టార్

**హైదరాబాద్, డిసెంబర్ 09 (నమస్తే హైదరాబాద్) :** ఫ్యూచర్ సిటీలో రెండో రోజు జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్లో టాలీవుడ్ నటుడు మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. తనపై గౌరవంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారని ఈ సందర్భంగా మెగాస్టార్ గుర్తు చేశారు. సీఎం కోరిక మేరకు ఎంతో ఆనందంగా ఇక్కడకు వచ్చానని చెప్పా రు. ఇదో గొప్ప సమ్మిట్ అని కొనియాడారు చిరు.

**అప్పుడే భట్టీ వచ్చారు..**

ఈ సమ్మిట్ కోసం ఆహ్వానించేందుకు భట్టి విక్రమార్క తన వద్దకు వచ్చారని చిరు పేర్కొన్నారు. సినిమా షూటింగ్ సందర్భంగా ఆ సమయంలో తాను హీరోయిన్‌తో డ్యాన్స్ చేస్తూ ఉన్నానని చెప్పుకొచ్చారాయన. 'గొప్ప సమ్మిట్ ఇది. తెలం గాణ రైజింగ్ కొత్త ఇనిషి యేటివ్. చాలా ఆనందంతో ఇక్కడికి

2 లో



## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్.. 3 వేల డ్రోన్లతో గిన్నిస్ రికార్డ్



**హైదరాబాద్, డిసెంబర్ 09 (నమస్తే హైదరాబాద్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ముగింపు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ డ్రోన్ షో అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలను వివరించే థీమ్‌లతో డ్రోన్ షో ఏర్పాటు చేశారు. గిన్నిస్ బుక్ రికార్డు సాధించేలా 3 వేల డ్రోన్లతో ప్రత్యేక ప్రదర్శన నిర్వ హించారు. గతంలో అబుదాబిలో డ్రోన్ల ప్రదర్శనను మించి దీనిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ వరల్డ్ రికార్డు సభ్యులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ధృవపత్రాన్ని అందజేశారు. ఈ సమ్మిట్-2025 ముగింపు వేడుకల్లో భారీగా బాణసంచా కాల్చారు. ఈ వెలుగుల్లో గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణం ప్రత్యేక శోభను సంతరించుకుంది.

## విజన్ 2047 తెలంగాణకు దిక్సూచి: డిప్యూటీ సీఎం మల్లు స్పష్టం



**హైదరాబాద్, డిసెంబర్ 09 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి "విజన్ డాక్యుమెంట్-2047" ఒక దిక్సూచి, భవిష్యత్‌కు దారిచూపే పథకరచన అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. విస్తృతమైన చర్చలు, నిపుణుల సూచనలు, వివిధ రంగాల అభిప్రాయాల ఆధారంగా ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని ఆయన తెలిపారు. మంగళవారం జరిగిన తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2025 సెషన్లు ముగిసిన అనంతరం, విజన్-2047 డాక్యుమెంట్‌ను అధికారికంగా విడుదల చేశా రు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "ఈ విజన్

2 లో

## డేట్ షీట్ బయటపడ్డది, పూర్తి షెడ్యూల్

తెలంగాణలో పదో తరగతి విద్యార్థుల కోసం కీలకమైన ఎస్ఎస్‌సీ పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ అధికారికంగా విడుదల చేసింది. 2026లో మార్చి 14న ప్రారంభమయ్యే పరీక్షలు ఏప్రిల్ 13 వరకు కొనసా గనున్నాయి, అని తెలంగా ణ బోర్డ్ ఆఫ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం వెల్లడిం చింది.

2 లో



## పలు కంపెనీల ప్రతినిధులతో సీఎం వరుస సమావేశాలు

**హైదరాబాద్, డిసెంబర్ 09 (నమస్తే హైదరాబాద్) :** ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కొనసాగుతోంది. తెలంగాణలో పెట్టుబడులకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో తెలంగాణలో పెట్టుబడులకు పలు కంపెనీలు ఎంవోయూలు

2 లో



# ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా సహకరిస్తాం: మెగాస్టార్

వచ్చాను. చిరంజీవిని ఒక్కడినే ఇక్కడ కూర్చోబెట్టారని ఎవరూ అనుకోవద్దు. సినిమా సొసైటీ గురించి తెలిసిన వ్యక్తిగా నన్ను ఆహ్వానించారు. పరిశ్రమ మనిషిగా మాత్రమే ఇక్కడకు వచ్చాను. హైదరాబాద్‌ను ఫిలిమ్ గ్లోబల్ హబ్‌గా చేయాలనే అంశాన్ని ముఖ్యమంత్రి ఎంతో ధైర్యంగా నాతో చెప్పారు' అని మెగాస్టార్ అన్నారు. ఫ్యూచర్ సిటీకి అన్ని రకాల సెక్టార్లను ఆహ్వానించడం రేవంత్ రెడ్డి ఒక్కరికే సాధ్యమైందని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు. తెలంగాణాలో అన్ని వనరులు ఉన్నాయని.. ప్రపంచానికి హైదరాబాద్ సినిమా హబ్‌గా మార్చేందుకు తామంతా సీఎం వెంట ఉంటామని హామీ ఇచ్చారు. యువతను గురించి మాట్లాడుతూ.. ఎంటర్‌టైన్మెంట్ వైపునకు మళ్లిస్తే వ్యసనాలకు దూరమయ్యే అవకాశముందన్నారు. సరైన మౌలిక వసతులను కల్పిస్తే సినీ పరిశ్రమ గ్లోబల్ హబ్ గా మారుతుందని చిరు వివరించారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా తాము సహకరిస్తామని ఫ్యూచర్ వేదికగా ప్రకటించారు మెగాస్టార్.

# గ్లోబల్ సమ్మిట్.. పలు కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్ వరుస సమావేశాలు

కుదర్చుకుంటున్నాయి. సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్.. ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. తాజ్ జీవీకే మేనేజింగ్ డైరెక్టర్ శాలిని భూపాల్, సుమధుర గ్రూప్ ప్రతినిధులు.. ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. వీరితో పాటు అరబిందో, భారత్ బయో టెక్, హెటెరో, ఎంఎస్ఎన్ ఫార్మా ప్రతినిధులు కూడా సీఎంను కలిసి ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నారు. అంతేకాకుండా.. వింటేజ్ కాఫీ హౌస్, కేజే ఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ప్రతినిధులు, బయోలాజికల్స్ ఈ, విజ్జి ఇంక్ (యుఎస్ఏ), గ్రాన్యూల్స్ ఫార్మా ప్రతినిధులు, ఫిజిక్స్ వాలా ప్రతినిధులు వరుసగా సీఎంతో సమావేశమయ్యారు. ఈ సంస్థలు కాంగ్రెస్ సర్కార్‌తో ఎంవోయూ చేసుకున్నాయి. అలాగే సీఎం రేవంత్‌ను ప్రెస్టీజ్ గ్రూప్ సీఈఓ స్వరూప్ అనివేశ్, అనలాగ్ ఏ ఐ ఓటూడ్లోజ్ ప్రతినిధులు, డ్రీమ్ వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ ప్రతినిధులు, సెంబ్ కార్ప్ (సింగపూర్) ప్రతినిధులు, తల్వాన్ గ్రూప్ ప్రతినిధులు కలిశారు.

అలాగే.. గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రితో గోద్రేజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ పిరోజ్షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరణపై సీఎంతో పిరోజ్షా గోద్రెజ్ చర్చించారు. మిల్క్, ఎఫ్ఎమ్‌సీజీ, రియల్ ఎస్టేట్, ఆయిల్ పామ్ విభాగాల్లో పెట్టుబడులకు ఆసక్తి కనబరిచారు. అటు సీఎంను బయోవరం ఫార్మా గ్రూప్ ఛైర్మన్ వరప్రసాద్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు కలిశారు. ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఫార్మా/ లైఫ్ సైన్సెస్ రంగంలో కంపెనీ విస్తరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎమ్ఎస్ఎన్ గ్రూప్ ఎంవోయూ కుదుర్చుకుంది.కాగా.. రెండో రోజు గ్లోబల్ సమ్మిట్ ఉదయం 10 గంటలకు మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయమే గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్‌గా ఆవిష్కరించారు. ఆరు జిల్లాలు మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో దాదాపు రూ.6 కోట్లతో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. అవే విగ్రహాలను అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రభుత్వం జీవో తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఈరోజు అధికారికంగా అన్ని జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలను సీఎం రేవంత్ వర్చువల్‌గా ఆవిష్కరించారు.

# డేట్ షీట్ బయటపడ్డది, పూర్తి షెడ్యూల్ తెలుసుకోండి

పరీక్షల నిర్వహణలో విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించడానికి బోర్డు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించడం ద్వారా, విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మర %ంబఅఋుత్వ%కి సమగ్రంగా సిద్ధం కావడానికి అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. గతంలో చిన్న గ్యాప్ (ఒకటి లేదా రెండు రోజులు) కారణంగా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు వివరించింది.ఈ షెడ్యూల్ ప్రకారం, పరీక్షలు మార్చి 14న మొదటి భాష పరీక్షతో ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ %డ% బయాలజికల్ సైన్స్) మరియు సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహించబడతాయి. చివరి పరీక్ష ఏప్రిల్ 13న సోషల్ స్టడీస్‌లో జరుగుతుంది. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ పరీక్షలకు కొద్దిగా భిన్నమైన సమయం కేటాయించబడింది. వృత్తి విద్య (వొకేషనల్) మరియు ఓపెన్ స్కూల్ (%ూూజ%) విద్యార్థులకి కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని బోర్డు తెలిపింది.పరీక్షల భద్రత మరియు నిర్వహణపై కూడా ప్రత్యేక కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించబడింది. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తూ, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టబడ్డాయి. హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపులు ముందుగానే పూర్తి చేయడం ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడనున్నారు.విద్యార్థులు షెడ్యూల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలి అని బోర్డు సూచించింది. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం కోసం ఈ షెడ్యూల్ రూపొందించబడిందని స్పష్టం చేసింది

# విజన్ 2047 తెలంగాణకు దిక్సూచి: డిప్యూటీ సీఎం మల్లు స్పష్టం

డాక్యుమెంట్ ప్రభుత్వం మాత్రమే కాదు తెలంగాణ ప్రజలందరిదీ" అని అన్నారు. సమ్మిళిత వృద్ధి, సమానాభివృద్ధి తెలంగాణ లక్ష్యమని ఆయన మరోసారి స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి ప్రముఖ పరిశ్రమలు, సంస్థల నాయకులు భారీగా హాజరయ్యారు.ప్రపంచానికి హైదరాబాద్ ఒక ఐకానిక్ నగరం: దువ్వూరి సుబ్బారావు.తెలంగాణ వేగంగా ప్రగతి సాధిస్తున్న రాష్ట్రాల్లో ఒకటని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచానికి ఐకానిక్ సిటీగా ఎదిగిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తున్న నగరాల్లో హైదరాబాద్ ముందుంటుందని తెలిపారు. విజన్ డాక్యుమెంట్‌లో భాగస్వామిగా ఉండటం సంతోషకరమని అన్నారు. చైనా వాంగ్‌డాంగ్ ప్రాంతాన్ని మించి తెలంగాణ అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక అభివృద్ధి దృష్ట్యా విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు.ప్రత్యేక మార్గం వైపు తెలంగాణ: ఆనంద్ మహీంద్రా ."తెలంగాణ విజన్%-%2047 చాలా ప్రేరణాత్మకంగా, మార్గదర్శకంగా ఉంది" అని మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు. అభివృద్ధిలో తెలంగాణ ప్రత్యేకమైన మార్గాన్ని ఎంచుకుని ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ చైర్మన్‌గా వ్యవహరించే అవకాశం తనను గర్వపడేలా చేస్తోందని తెలిపారు. "ఈ స్కిల్ యూనివర్సిటీ దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దబోయే శక్తిగా నిలుస్తుంది" అని ఆనంద్ మహీంద్రా అభివర్ణించారు.

# జక్కుల గంగరాజు గెలుపు కై ఇంటింటా ప్రచారం నిర్వహించిన పులిగిల్ల వెంకన్న





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టీపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జక్కుల గంగరాజు ఫుట్ బాల్ గుర్తుకే అమూల్యమైన ఓటు వేయాలని మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అద్భుతమైన ఆదరణ లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని తెలిపిన మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న అన్నారు. బోనగిరియాక స్వామి, ధర్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా లింగాల అనిల్ కుమార్

## గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



**గుండాల (నమస్తే హైదరాబాద్) :**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే గ్రామ అభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకి ఉందని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్అభ్యర్థి లింగాల అనిల్ కుమార్ అన్నారు. గుండాల మండలం వస్తా కొండూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా లింగాల అనిల్ కుమార్ ఉంగరం గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి లింగాల అనిల్ కుమార్ మాట్లాడుతూ పేదలకు ఇండ్లు 200 ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలను కాంగ్రెస్ ఇప్పటికే



అమలు చేసి చూపించిందని అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న హామీలు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లింగాల అనిల్ కుమార్ అన్నారు. వస్తా కొండూరు గ్రామాన్ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆశీస్సులతో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని. మాట ప్రకారం కట్టుబడి ఉంటానని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు. ప్రజల కోసం సేవ చేయడం అదృష్టం ఒకసారి అవకాశం ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరెన్నో తీసుకువస్తానని ప్రజలకు తెలియజేశారు.

# త్రినగరాలకు సంబంధించిన 700 ద్విచక్ర వాహనాలు సైలెన్సర్లను ధ్వంసం చేసిన కాజీపేట ట్రాఫిక్ పోలీస్






**కాజీపేట్ డిసెంబర్ 9 నమస్తే హైదరాబాద్** ఉమ్మడి వరంగల్ జిల్లా వరంగల్ హనుమకొండ కాజీపేట శ్రీ నగరాలలో అల్లరి మొక్కలు ద్విచక్ర వాహనాలకు సౌండ్ పొల్యూషన్ చేసేలాంటి సైలెన్సర్లను పెట్టుకొని దారిన పోయే ఆడవాళ్లను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఒక విధమైనటువంటి శబ్దం వచ్చేటట్లు సైలెన్సర్ బిగించుకొని అల్లరి చిల్లరగా తిరుగుతున్న ఆకతాయిలను పట్టుకుని సైలెన్సర్లను తీయించి తీయించడమైనది. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గత మూడు నెలల నుండి త్రినగరంలో దాదాపుగా 700 ద్విచక్ర వాహనాలకు బిగించిన సైలెన్సర్లను తొలగించి ట్రాఫిక్ యాక్ట్ ప్రకారం సౌండ్ పొల్యూషన్ కి కారణమైన సైలెన్సర్లను కాజీపేట ప్రధాన కూడలిలో ధ్వంసం చేయడమైనది అదేవిధంగా ప్రజలకు ముఖ్యంగా తెలియజేయునది ఏమనగా పిల్లలకి ద్విచక్ర వాహనాలను కొనకండి, ఇవ్వకండి. ఒకవేళ తప్పనిసరి పరిస్థితులలో వారికి వాహనాలు ఇచ్చినట్లయితే ఖచ్చితమైన ట్రాఫిక్ రూల్స్ ని అనగా రాంగ్ రూట్లో వెళ్లడం సెల్ఫోన్ మాట్లాడుతూ వెళ్లడం చేతులు వదిలేసి వెళ్లడం తలకు హెల్మెట్ ధరించకుండా ద్విచక్రాన్ని నడపడం ద్విచక్ర వాహనాలపై అధిక సంఖ్యలో మనుషులను ఎక్కించుకొని ప్రయాణించడం లాంటివి ఖచ్చితంగా పాటించమని చెప్పండి. ఈ మధ్యకాలంలో పోలీసుల తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు రెండు వేల మందిని పట్టుకోవడం జరిగింది. 250 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడిపిన వారిని పట్టుకుని డ్రైవింగ్ లైసెన్సులు తీసుకున్నాక వారి వాహనాలను తిరిగి ఇవ్వడం జరిగింది. గత నాలుగు నెలల నుండి యువ యాక్ట్ ప్రకారం ఎనిమిది వందల వాహనాలను పట్టుకొని టెంపర్వరి సస్పెన్షన్ చేయడం జరిగింది అని వరంగల్ ట్రాఫిక్ అడిషనల్ డిసిపి తెలిపారు. కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాజీపేట సిఐ వై. సుధాకర్ రెడ్డి, వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత, హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, కాజీపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాటి చెట్టు మీద నుండి కింద పడ్డ గీత కార్మికునికి తీవ్రగాయాలు

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) :**దేవరప్పుల మండలం రామరాజు పల్లి గ్రామానికి చెందిన దూడల వెంకటయ్య సన్నాఫ్ చంద్రయ్య వృత్తిలో భాగంగా రోజువారిగా ఉదయం 10 గంటలకు తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో మంగళవారం కాలుజారి కింద పడడం జరిగింది. తోటి గీత కార్మికులు విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులు కు సమాచారం అందించి జనగామ జిల్లా ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకువచ్చారు. విషయం తెలవగానే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య

వెంకటయ్యను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి డాక్టర్ గారిని అడిగితెలుసుకున్నారు.నడుముకు కాళ్లకు బలమైన దెబ్బలు తగిలినయ్ అని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంకటయ్యకు మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ వారి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా నెలరోజుల లోపే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కాటమయ్య రక్షణ కిట్లు వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలని కోరుతూ వారితో పాటు మండల అధ్యక్ష కార్యదర్శులు పరిధుల



భాస్కర్, ఉడుగుల ప్రభాకర్, టి సి ఎస్ అధ్యక్షులు దాసగాని తుకారాం, బండి నరసింహా ఈరసారపు ఆగేశం, ఉప్పు నుంతల సురేష్, దూడల మధు, తదితరులు ఉన్నారు.

# దేవునూర్ గ్రామంలో రోడ్ షో పాల్గొన్న జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి







**ధర్మసాగర్, డిసెంబర్ 9 (నమస్తే హైదరాబాద్):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పరిధిలోని దేవునూర్ గ్రామంలో బిఆర్ఎస్ జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి రోడ్ షోలో పాల్గొన్నారు పల్ల రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2000 పెన్షన్ నీ కాంగ్రెస్ ప్రభుత్వం ?4,000 ఇస్తామన్నారు ఒకవేళ ఇస్తే కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యండి అన్నారు మహాలక్ష్మి పథకం కింద కాంగ్రెస్ పార్టీ మహిళలకు 2500 ఇస్తామని హామీ ఇచ్చారు ఒకవేళ కాంగ్రెస్ పార్టీ మహిళలకు 2500 ఇస్తే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి అని అన్నాడు యువతకు స్కూటీ ఇస్తామని హామీ ఇచ్చారు ఒకవేళ ఇస్తే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి అని అన్నారు ఈ ఇచ్చిన హామీలలో మీకు ఎలాంటి పథకం చెందకుంటే బిఆర్ఎస్ పార్టీ చెందిన హింగి రవీందర్ ఫుట్ బాల్ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని దేవునూరు ప్రజలను కోరారు ముఖ్యంగా సన్ ఫ్లవర్ లాగా ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వం చుట్టూ రాజకీయ నాయకులు ముఖ్యంగా మీరు ఎన్నుకున్న నాయకులే తిరుగుతున్నారు దీనిని ప్రజలు గుర్తించి సరైన నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పల్ల రాజేశ్వర్ రెడ్డి గారికి డప్పు చప్పులతో మహిళా మణులు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుడి వెనుక దేవేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గుణాల యాదగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ జంగ సంపత్ మహేందర్ అశ్రఫ్ దుమ్ము రహీం యూసుఫ్ విష్ణు భరత్ సందీప్ రమేష్ రంజిత్ ప్రణయ్ మరియు ముస్లిం సోదరీ సోదరీమణులు పెద్దలు యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ మరియు మత్తు పానీయాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు




**కాజీపేట్ డిసెంబర్ 9 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా కాజీపేట్ మండల పరిధిలోని డిజిల్ కాలనీ యందు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సైబర్ క్రైమ్ గురించి మరియు మత్తు పానీయాల గురించి స్టూడెంట్స్ కి అవగాహన సదస్సు నిర్వహించారు పిల్లలకు లాంటి సైబర్ క్రైమ్ మత్తు పదార్థాలు వల్ల జరిగే నష్టాన్ని వివరిస్తూ అలాంటి వాటికి ఎప్పుడు లోన్ కావద్దని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏదైనా సైబర్ కు సంబంధించిన ప్రాబ్లం వస్తే వారికి తెలియజేయాలని విద్యార్థులకు అర్థమయ్యేలా చక్కగా వివరించారు చదువుతోపాటు విజ్ఞానం ఇలాంటి విషయాలు మత్తు పానీయాలు వలన పాడవుతున్న యువత గురించి కాజీపేట పోలీస్ బృందం చాలా చక్కగా వివరించారు పోలీస్ వారికి ఇలాంటి కార్యక్రమాన్ని తమ స్కూలు యందు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించిన అటువంటి పోలీస్ బృందానికి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ సుజ్రత్ వైస్ ప్రిన్సిపల్ విజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ స్టాలిన్ నగర్ కాలనీలోని శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మనసారా అమ్మవారిని ప్రార్థించానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9 విజయ్ దివస్‌ను చందానగర్ డివిజన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మినిమం వేజ్ బోర్డు చైర్మన్ సామ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి, కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర స్థాపన విజయాన్ని ప్రతిబింబిస్తూ పింక్ బెలూన్లను గాల్లోకి వదిలి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "తెలంగాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9వ తేదీ చిరస్థాయిగా నిలిచిపోయే రోజు. కేసీఆర్ చేపట్టిన 11 రోజులు ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించడంతో, దశాబ్దాల ప్రజా ఆకాంక్షకు న్యాయం లభించింది. ఈ చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేసుకునేందుకే విజయ్ దివాస్‌ను ప్రతి సంవత్సరం జరుపుకుంటాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాలా హరీష్, సంగారెడ్డి, కిరణ్ యాదవ్, అల్లావుద్దీన్, రామకృష్ణ గౌడ్ , ప్రకాష్, సలీం, బాల్‌రాజ్, బాబు మల్లేష్, రాజు, గణేష్ రెడ్డి, గౌస్, వంశీ, శ్రీను, శివ, సునీత, శభనా, అనంత రెడ్డి, మలేష్, గిరి, అష్రాఫ్, నగేష్ రెడ్డి, బాబా, జె.వి.రావు, దొంతి చిన్న, రాజ్‌కుమార్, ఉపేందర్ తదితరులు హాజరయ్యారు.

# రామంతపూర్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*– ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి*






**ఉప్పల్, డిసెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ %ు% హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు గన్నవరం విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు రామంతపూర్ రాజీవ్ గాంధీ బొమ్మ దగ్గర మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మందముల పరమేష్ రెడ్డి తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ ఆయుస్సు, ఆరోగ్యంగా ఉంటూ మాకు దిశ నిర్దేశం చేస్తూ కాంగ్రెస్ పార్టీని దేశంలో అధికారంలోకి తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫిక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంది అగి రెడ్డి, ఎస్టీ సెల్ మల్కాజ్గిరి జిల్లా చైర్మన్ గణేష్ నాయక్, శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆకార అరుణ్ పటేల్, జలీల్ పాషా, వల్లపు శ్రీకాంత్ యాదవ్, నామ రాజిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, బొక్క సురేష్, బెస్త భాస్కర్, జిమ్ సందీప్, మురళీకృష్ణ ముదిరాజ్, సందీప్, భాస్కర్, లోకాస్, అలీమ్, అతీక్, అరీఫ్, గౌతమ్, బన్నీ యాదవ్, మాలు నాయక్, ధర్మేంద్ర నాయక్, మొగిలి లింగం, పూస సత్తయ్య, గరిక సుధాకర్, శ్రీనివాస్ చారి, లగసాని శ్రీనివాస్ గౌడ్, అజీస్ ఖాన్, రామంతపూర్ డివిజన్ మహిళా అధ్యక్షులు సంధ్యారాణి, గాయత్రి గౌడ్, మాంగ శోభ, అంబికా, తబ్బుషం బేగం, బుల్లెట్ అశోక్, మిట్టు గౌడ్, సుధాకర్, కిషోర్, జిల్లు పరమేష్, సంజయ్ కుమార్, సోమేష్, కాశమల్ల శంకర్, షకీల్, ముత్యాల జంగయ్య, సీమకళ్ళ జంగయ్య, సామ్యూల్, విజయ్, అరుణ్ సాయి, శ్రీనివాస్ చారి, నరసింహ, చోటు బాయ్, సూరి ఐకాన్, మధు స్వామి, సాయి, వాసు నాయక్, ఖాసీం గౌడ్, సైదులు యాదవ్, నాగమల్లయ్య, గౌతమ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలనకు కృషి

**నమస్తే హైదరాబాద్):** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటామంతి కార్య క్రమం నిర్వహించనున్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో పంచాయతీరాజ్ (పీఆర్) ఉద్యోగులతో బుధవారం ఆయన ముచ్చటిం చనున్నారు. ఈ సందర్భంగా పంచాయతీల్లో అవినీతి రహిత పాలన అందించేందుకు సహకరించాలని ఆయన కోరనున్నారు. గతం లో ఎప్పుడూ లేని విధంగా పంచాయ తీరాజ్‌లో దాదాపు 10 వేల మంది ఉద్యోగులకు కూటమి సర్కారు పదోన్నతులు కల్పించింది. అలాగే గ్రామీణాభివృద్ధి (ఆర్డీ) శాఖలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పదోన్నతులు, వేతనాల పెంపుతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాల అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. కొత్త సంవత్సరంలో వారికి తీపి కబురు అందించి సంక్రాంతి కల్లా ఈ ప్రయోజనాలు దక్కేలా చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో పీఆర్, ఆర్డీ ఉద్యోగులు, అధికారులతో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటామంతి నిర్వహించడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ భేటీలో ఉద్యోగులతో పవన్ కల్యాణ్ స్వయంగా మాట్లాడి.. ఎలాంటి విధానాలు అవలంబిస్తే గ్రామీణులకు విస్తృత సేవలు అందించగలమో తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలోని అన్ని కేడర్ల ఉద్యోగులు పాల్గొననున్నారు.



# ఆ కేసులో ,,,,,సోనియా గాంధీకి కోర్టు నోటీసులు



కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి సంబంధించి కీలకమైన లీగల్ పరిణామం చోటుచేసుకుంది. ఆమెకు భారత పౌరసత్వం రాకముందే ఓటరు జాబితాలో ఆమె పేరును చేర్చారన్న ఆరోపణలపై దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై.. రౌజ్ అవెన్యూలోని సెషన్స్ కోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈక్రమంలోనే సోనియా గాంధీతో పాటు ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది. పిటిషనర్ వికాస్ త్రిపాఠి తరపు న్యాయవాది వాదిస్తూ.. 1980లో న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గపు ఓటరు జాబితాలో సోనియా గాంధీ పేరును అక్రమంగా చేర్చారని ఆరోపించారు. ఆ తర్వాత దాన్ని తొలగించి మళ్లీ 1983లో ఆమె పేరును తిరిగి చేర్చారన్నారు. అయితే ఈ రెండు సంఘటనలు కూడా పౌరసత్వం రాకముందే జరిగాయని వాదించారు. ఈ మొత్తం వ్యవహారంపై వివరణ ఇవ్వాలని కోరుతూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే సోనియా గాంధీకి, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేశారు. ఈ కేసుపై తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి 6న జరగనుంది. వాస్తవానికి ఇదే అంశంపై క్రిమినల్ కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని కోరుతూ త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌ను అదనపు ముఖ్య జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వైభవ్ చౌరాసియా సెప్టెంబర్ 11వ తేదీన తిరస్కరించారు. మోసం, ఫోర్జరీ నేరాలకు అవసరమైన ప్రాథమిక అంశాలు పిటిషన్‌లో లేవని.. కేవలం రుజువు లేని ఓటరు జాబితా ఫోటో కాపీలపై ఆధారపడడం చట్టబద్ధమైన ఆరోపణలకు సరిపోదని మెజిస్ట్రేట్ కోర్టు పేర్కొంది. కేవలం పౌర వివాదాన్ని క్రిమినల్ ముసుగులో చూపించడం ద్వారా చట్టాన్ని దుర్వినియోగం చేయడానికి ప్రయత్నించడం తప్ప మరొకటి కాదని మెజిస్ట్రేట్ కోర్టు అభిప్రాయపడింది. అలాగే పౌరసత్వం, ఎన్నికల జాబితా అర్హతకు సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం కోర్టుకు లేదని.. అది కేంద్రం, భారత ఎన్నికల సంఘం పరిధిలోనిదని స్పష్టం చేసింది. మెజిస్ట్రేట్ కోర్టు ఆదేశాన్ని సవాల్ చేస్తూ.. పిటిషనర్ త్రిపాఠి సెషన్స్ కోర్టును ఆశ్రయించగా తాజాగా సెషన్స్ కోర్టు ఈ నోటీసులు జారీ చేసింది.

## వాహన నిబంధనలకు కట్టుబడి వాహనాలు నడపాలి::: డీఎస్పీ చెంచు బాబు హెచ్చరిక





**నమస్తే హైదరాబాద్ :** తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు రోడ్డు భద్రతా నిభందనలు ఉల్లంగించి డ్రైవింగ్ చేస్తున్న వాహన దారులపై చర్యలు తీసుకునే కార్యక్రమంలో భాగంగా డిఎస్పి చెంచు బాబు ఆధ్వర్యంలో సీఐ బాబీ సిబ్బందితో కలసి నాయుడుపేట గడియారం సెంటర్ వద్ద వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ వ్యాన్ డ్రైవర్ మద్యం సేవించి రావడంతో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని డీఎస్పీ చెంచుబాబు మీడియా సమావేశంలో తెలిపారు. రోడ్డు భద్రతానిబంధనలకు అతిక్రమించి ఎవ్వరైనా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. టూ వీలర్ వాహనదారులు తప్పని సరిగా హెల్మెంట్ పెట్టుకొని డ్రైవ్ చేయాలని తెలిపారు. ప్రతి వాహన డ్రైవర్ మిమ్మల్ని నమ్ముకొని ఉన్న కుటుంభ సభ్యులను గుర్తు పెట్టుకొని సురక్షతంగా వాహనాలను నడపాలని తెలిపారు.

## కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గర్భిణీలు, రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ



**నమస్తే హైదరాబాద్ :** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా రెండేళ్ల నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా రామసేన సిబ్బంది వీరబాబు, మనోజ్ గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు.

## ఇబ్బందికరంగా రోడ్లు ఆవేదన వ్యక్త పరుస్తున్న గ్రామస్తులు.??



**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలోని బుర్నాకుంట, ముప్పాల గుత్తి, లచ్చంపల్లి గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా పైపులైను కోసం గుంతలు తవ్వారు. వాటిని మరమ్మత్తులు చేయకుండా అలాగే ఉన్నాయని ఈ దారుల గుండా ఆటోలు బైకులు ప్రయాణం చేస్తుంటాయని ఏవైనా సమస్యలు వస్తే అంబులెన్స్ కు దారి పోయే కూడా లేదని ప్రజల ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది:

**నమస్తే హైదరాబాద్ :** హోంమంత్రి అనితను సచివాలయంలో అగ్రిగోల్డ్ బాధితులు కలిసి తమ సమస్యలను వివరించారు. బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం కూడా బాధితులకు అన్ని విధాలా న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని హోంమంత్రి అనిత తెలిపారు. బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని, నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు.

# సోనియా గాంధీ జన్మదినోత్సవ సందర్భంగా రామంతాపూర్ హోమియోపతి హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ

*టిపిసిసి సభ్యులు వినోద్ దర్శనం ఆధ్వర్యంలో*





**ఉప్పల్, డిసెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ అధినేత్రి, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ 79 వ జన్మదిన సందర్భంగా మంగళవారం ఇండియన్ యూత్ కాంగ్రెస్ మాజీ నేషనల్ కోఆర్డినేటర్, టిపిసిసి సభ్యులు వినోద్ కుమార్ దర్శనం ఆధ్వర్యంలో రామంతాపూర్ హోమియోపతి హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ నోమి, వారి సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి అనిల్ కుమార్, బాబు ,చింటూ, మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ ముదిరాజ్ మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం వల్లే తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. తెలంగాణ చిత్రపటాన్ని ప్రపంచ పటం లో నే పై స్థాయిలో ఉండే విధంగా తెలంగాణ రైసింగ్ 2047 కి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్లోబల్ సమ్మిట్- 2025 చేపట్టారని అన్నారు. ఇప్పటికే ప్రపంచంలోని నలుమూలల నుండి అత్యుత్త ఉన్నత స్థాయి కంపెనీలు నాలుగు నుండి ఐదు లక్షల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ పెట్టడానికి ముందుకు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల తెలంగాణలోని యువతకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మరిన్ని పెరుగుతాయని, సాఫ్ట్వేర్, ఫార్మా రంగంలో తెలంగాణ ప్రపంచంలోనే నంబర్ వన్ పొజిషన్ కి వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# తెలంగాణ ఆత్మగౌరవం గెలిచిన రోజే విజయ్ దివస్

*-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతా ప్రవీణ్*





**ఉప్పల్, డిసెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** చిలుకా నగర్ డివిజన్లో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయ్ దివస్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం పాలాభిషేకం చేసి, బాణా సంచార కాల్చి స్వీట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తినిపించారు.

అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ రథసారథి కేసీఆర్ 11 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రకటన వెలువడేలా చేసిన చారిత్రక రోజు అని అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ కేసీఆర్ ఉక్కు సంకల్పం ముందు కేంద్రం తలొగ్గి, తెలంగాణ ఏర్పాటును ప్రకటించిన రోజని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు , ఉద్యమ నాయకులు, బస్తీ కాలనీ మహిళలు, ట్రాలీ ఆటో అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్ఎంటి నగర్ లో కొత్త మ్యాన్ హోల్స్ నిర్మాణాలు పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

**ఉప్పల్, డిసెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ కాలనీలో అనేక ప్రాంతాల్లో మురుగునీటి సంబంధించిన మ్యాన్ హోల్ లు కూలిపోయి మరమ్మత్తులకు నోచుకోలేదు. కాలనీకి జలమండలి వారు మంచినీరు బల్క్ సప్లై చేయడం మూలాన మురుగునీటి మ్యానువల్స్ కుంగిపోయాయి.కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో కేవలం మురుగునీటి పైప్ లైన్లు శుభ్రపరుస్తున్నారు. హెచ్ఎంటి నగర్ వీధి నెంబర్ -7 లో గత కొద్ది కాలంగా కూలిపోయిన మ్యాన్ హోల్ వల్ల వాహనాలు అందులో పడుతున్నాయని స్థానికులు కార్పోరేటర్ కు ఫిర్యాదు చేయడంతో కార్పొరేటర్ జలమండలి అధికారులతో మాట్లాడి కూలిపోయిన మ్యాన్ హోల్ స్థానంలో కొత్త మ్యాన్ హోల్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాస్కర్, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ కిరణ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజధాని రైతుల ప్లాట్లకు మౌలిక సదుపాయాలు వేగంగా

**నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాజెక్ట్లో భాగంగా రైతులకు కేటాయించిన ప్లాట్లలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు అద్భుత వేగంతో జరుగుతున్నాయని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ ప్లాట్లలో రోడ్లు, నీటి సరఫరా, విద్యుత్ వ్యవస్థలు వంటి అవసరమైన సదుపాయాలు త్వరితగతిలో ఏర్పాటు చేస్తున్నారు. ఇవాళ రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అన్ని పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ స్థలాలు రైతుల భవిష్యత్తు మరియు ఆర్థిక భద్రతకు ముఖ్యమైనవని, ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. రాజధాని ప్రాజెక్ట్ కింద 66 వేల ప్లాట్లను రైతులకు కేటాయించారు. వీటిలో ఇప్పటికే చాలా భాగం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఉంది. మిగిలిన 7 వేల ప్లాట్ల రిజిస్ట్రేషన్ మాత్రమే ఇంకా పెండింగ్లో ఉ ందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ ప్రక్రియ త్వరలోనే ముగిసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రైతులు వెంటనే ముందుకు వచ్చి, తమ ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు. రాజధాని ప్రాంతంలో లంక భూములు మరియు అసైన్డ్ భూములతో సంబంధించిన సమస్యలు రైతుల్లో కొంచెం ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ అంశాలను త్వరలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ సమస్యలపై చర్చించి, తగిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రైతుల హక్కులను కాపాడుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ ప్రాజెక్ట్ అంతటా సహకరణ అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవకాశాలు రైతులకు కొత్త ఆర్థిక బలాన్ని అందిస్తాయని మంత్రి నారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. రాజధాని అభివృద్ధి ద్వారా రాష్ట్రం మొత్తానికి ప్రయోజనం చేకూరుతుందని, ప్రభుత్వం అందరి సంకల్పంతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. రైతులు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనడమే ఇక్కడి విజయానికి మార్గమని ఆయన స్పష్టం చేశారు. మొత్తంగా, ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.



# తెలంగాణ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన ఉప్పల్ డిగ్రీ కళాశాల తెలుగు విద్యార్థులు

*పుస్తక పఠనమొక జ్ఞానయాత్ర- తెలంగాణా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా.ఎం.డి.రియాజ్*

*గ్రంథాలయ సందర్శన అన్నది జ్ఞానయాత్రకి తొలి అడుగు - ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్*







**ఉప్పల్, డిసెంబర్ 9 (నమస్తే హైదరాబాద్ )** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగంకి చెందిన విద్యార్థులు మంగళవారం అఫ్జల్ గంజ్ లోని తెలంగాణా రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ సందర్శన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు చదవగలిగే పుస్తకాన్ని రేపటి కొరకు వాయిదా వేయవద్దని సూచించారు. మంచి పుస్తకం మంచి స్నేహితుడితో సమానం అన్నారు. గ్రంథాలయ సందర్శన అన్నది జ్ఞానయాత్రకి తొలి అడుగు అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా.ఎం.డి.రియాజ్ విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. ఇది స్వాతంత్ర్యానికి పూర్వమే స్థాపించబడ్డ సర్వజన గ్రంథాలయమని, వివిధ భాషల్లోని అపూర్వ గ్రంథాల భాండాగారమని తెలిపారు. విద్యార్థులు ఇక్కడి వనరులను వినియోగించుకోవడం ద్వారా తమ జ్ఞానాన్ని విస్తరించుకోవాలని కోరారు. పుస్తకపఠనం పట్ల కళాశాల చొరవను ప్రశంసించారు. పుస్తక పఠనమొక జ్ఞానయాత్ర అని ఉద్ఘాటించారు.

కార్యక్రమ సమన్వయకర్త, తెలుగు సహాయాచార్యులు జల్దా విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ.. పుస్తక పఠనం వ్యసనంగా చేసుకోవాలని సూచించారు. ఇక్కడి అరుదైన నిఘంటువులను, తాళపత్ర, చేతిరాత పుస్తకాలని, బ్రెయిలీ లిపి పుస్తకాలను పరిచయం చేశారు. ప్రజా గ్రంథాలయాల ప్రాముఖ్యతని వివరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు గ్రంథాలయ సందర్శన ద్వారా పుస్తకాలపై మరింత ఆసక్తి పెరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. అద్భుతమైన పారంపరిక వారసత్వ సంపదలాంటి ఈ కట్టడం సందర్శన ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. జ్ఞాన పరిశోధనలకు అవసరమైన సమాచారం సేకరించుకోగలిగాం అన్నారు. ఇక్కడి ప్రశాంత వాతావరణంలో ఏకాగ్రతతో చదివే పోటీపరీక్షల విద్యార్థుల అనుభవాలను తెలుసుకున్నారు.ఈ విధంగా కార్యక్రమం విద్యార్థులలో విజ్ఞాన పిపాసను పెంచి, మేధో వికాసానికి తోడ్పడింది. ఈ సందర్భంగా వ్యాసరచన, పుస్తక సమీక్ష పోటీలను ప్రకటించారు.

# సమస్యలపై స్పందనకు కార్యాచరణే మాగులూరి ఫౌండేషన్






**నమస్తే హైదరాబాద్):**ఎన్నో సంవత్సరాలుగా, గ్రామీణ వైద్య సామాజిక కేంద్రాలలో పలు గ్రామాల నుండి పరీక్షల నిమిత్తం రోజంతా వేచివుండే గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా వారు ఉన్న చోటికే ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారాన్ని మాగులూరి ఫౌండేషన్ అందిస్తుంది. సమస్యలు అందరికీ ఉంటాయి.. కానీ మానవత్వంతో మనకున్న పరిధి, పరిమితిలో సమాజ సమస్యలపై స్పందించటం మనుషులుగా, సంఘ జీవులుగా మన భాధ్యత. ప్రతి ఒక్కరం వంద సమస్యపై మాట్లాడతాం..ఉచిత సలహాలు ఇస్తుంటాం.. కానీ మన పరిధిలో ఉన్న కనీస సమస్యలపై ప్రశ్నించటం, కనీస సహకారానికి ముందుకు రావటం, చేతల్లో చేసి చూపి యువ తరానికి స్ఫూర్తినందించటం మన భాధ్యత. స్పందించటానికి వేలు, లక్షలు అక్కర్లేదు. స్పందించే గుణం ముఖ్యం. రోజులు, నెలలు కాదు.. ఎన్నో సంవత్సరాలుగా, పలు నియోజకవర్గాలలో గ్రామీణ ప్రాంత విద్య, వైద్య రంగాలలో నిరంతరంగా పేద విద్యార్థులకు, పేద కుటుంబాలకు వైద్య పరంగా అండగా నిలుస్తున్నమాగులూరి ఫౌండేషన్ వారి కార్యాచరణ స్ఫూర్తిదాయకం.

# నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన తల్లి మన సోనియా గాంధీ : నెమలి అనిల్ కుమార్







**ఉప్పల్, డిసెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** స్వరాష్ట్ర ప్రదాత, స్వరాష్ట్ర కాంక్ష నెరవేర్చి, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి తల్లి సోనియా గాంధీ అని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్ లోని ఎలిఫెంట్ సర్కిల్ వద్ద లిమల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో నెమలి అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నం సహకారం చేసిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్నాయకులు,సేవాదళ్,మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ సెల్,మహిళా, ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెదకూరపాడు మండలం ముస్సాపురంలో ప్రజల వద్దకు ప్రవీణ్





**నమస్తే హైదరాబాద్ ):** 100 రోజులు - 100 గ్రామాలు " కార్యక్రమంలో పెదకూరపాడు మండలం మూసాపురం గ్రామంలో మంగళవారం పాల్గొన్నారు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించేందుకు తరలి వచ్చిన గ్రామ ప్రజలు.

ప్రజల సమస్యలను నేరుగా విని తక్షణమే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.

ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమయ్యేలా అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే.

గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుందన్న ఎమ్మెల్యే.

కార్యక్రమంలో ఎమ్మార్వో ఎన్ . ధనలక్ష్మి, ఎండిఓ సాయి లీల, మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, గ్రామ నాయకులు దాసరి రాంబాబు, నారాయణ, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నాచారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వి.ఎస్.పి. ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





**ఉప్పల్, డిసెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు వి.ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం సోనియమ్మ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి సంతోషంగా వేడుకలు చేసుకున్నారు. విఎస్ ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా మహంకాళి గుడి కమిటీ సభ్యులకి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెతుకు శ్రీనివాస్ రెడ్డి ,కృష్ణ యాదవ్ ,నర్సింగ్ రావు, షర్ఫుద్దీన్,సునీల్ రెడ్డి ,నాగేష్, నరేష్, సి హెచ్ నరేష్ ఫిరోజ్ ,రేవంత్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్,యూసుఫ్ ,అక్బుబ్, సురేష్,మహిళా నాయకులు ఉమా ,విజయమ్మ,యాస్మిన్, మమత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ దందాకు నాలుగు ఫోన్ నంబర్లు

విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ దందా చేసిన వైసీపీ విద్యార్థి విభాగం విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కొండారెడ్డి వ్యవహారంలో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. మొత్తం నాలుగు ఫోన్ నంబర్లను నార్కోటిక్ డ్రగ్స్ కోసం అతను వినియోగించినట్టు విచారణలో పోలీసులు గుర్తించారు. విశాఖపట్నం జైలులో ఉన్న కొండారెడ్డిని విజయవాడ మాచవరం పోలీసులు మూడు రోజుల కస్టడీకి తీసుకున్నారు. విశాఖకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి ఆర్జా శ్రీవాత్సవ్, ఇంజనీరింగ్ పట్టభద్రురాలు హవిలా డిలైట్ బెంగళూరు నుంచి ఎండీఎంఏ, ఎల్ఎస్డీ డ్రగ్స్‌ను ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో తీసుకెళు_ండగా విజయవాడలో ఈగల్ టీం పట్టుకున్న విషయం తెలిసిందే.

# బాలల పార్లమెంటుపై మండల స్థాయిలో అవగాహన సదస్సు





**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలంలోని కమ్మంపాడు జలాల పురం గ్రామాలలో బాలల పార్లమెంట్ పై సిస్టర్ యాంటో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ అమరావతి వారిచే అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమ్మంపాడు, జలాల్పురం గ్రామ పంచాయతీ సెక్రెటరీ రత్న బాబు మాట్లాడుతూ గ్రామాల్లో బాలల పార్లమెంట్లో వారి సమస్యలు వారే గుర్తించి అవి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లేలా చిల్డ్రన్ పార్లమెంట్ ఉండాలని అలాగే, లింగ వివక్షత లేని గ్రామాలుగా ఉండే విధంగా మనమందరం పనిచేయాలని తెలియజేశారు. బాల్యవివాహాలు జరగకుండా బాల కార్మికులు కూడా లేకుండా బాలలందరూ చదువుకునే విధంగా ఉండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా నూతక్కి దిలీప్ కుమార్ మాట్లాడుతూ బాలలకు నాలుగు హక్కులు ఉన్నాయి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కు. ఈ హక్కులు వాళ్ళు పొందుకోవడానికి కొన్ని చట్టాలను కూడా కలిగి ఉన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం, బాల కార్మిక వ్యతిరేక చట్టం ఉచిత నిర్బంధ విద్యా చట్టం, పిసి పిఎన్డిటి చట్టం, పిఓసిఎస్ఓ చట్టం, అందరూ అవగాహన కలిగి ఉండాలి, అందే విధంగా మండల స్థాయిలో గ్రామస్థాయిలో ఉన్న మనము బాధ్యత తీసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ మాధవి, కంభంపాడు మహిళా పోలీస్ మహబూబి, జలాల్పురం మహిళా పోలీస్ సునీత, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం లు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు , పవన్ కుమార్ గుడ్ షెఫర్డ్ పెదకూరపాడు చిల్డ్రన్ పార్లమెంట్ ఫెసిలిటేటర్ మరియు ఇరు గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

## కౌశల్ -2025 ప్రతిభాపోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విజేతలకు బహుమతి ప్రధానం

**నమస్తే హైదరాబాద్):** మంగళవారం నాడు తిరుపతిలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం నందు కౌశల్ 2025 పోటీలలో జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన విజేతల అభినందనసభ జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు,ప్రైజ్ మనీ మరియు మెమెంటోలను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కెవిఎన్ కుమార్ గారు మరియు సమగ్రశిక్షా %ూూా% శ్రీ %ఖణ% సారథి గారి అధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఈఓ గారు మాట్లాడుతూ డిసెంబర్ 27న తిరుపతిలోని సాంస్కృతిక విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు వచ్చేటట్లు కృషి చేయాలని విద్యార్థులను, అందుకు సహకరించాలని గైడ్ టీచర్లను కోరారు. ఈ సమావేశంలో జిల్లా కౌశల్ కోఆర్డినేటర్ శ్రీ %ణ%. ధనుంజయ్ మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో గెలుపొంది మన జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేటట్లు చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇతర అధికారులతో పాటు గైడ్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నాచారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వి.ఎస్.పి. ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





**ఉప్పల్, డిసెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు వి.ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం సోనియమ్మ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి సంతోషంగా వేడుకలు చేసుకున్నారు. విఎస్ ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా మహంకాళి గుడి కమిటీ సభ్యులకి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెతుకు శ్రీనివాస్ రెడ్డి ,కృష్ణ యాదవ్ ,నర్సింగ్ రావు, షర్ఫుద్దీన్,సునీల్ రెడ్డి ,నాగేష్, నరేష్, సి హెచ్ నరేష్ ఫిరోజ్ ,రేవంత్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్,యూసుఫ్ ,అక్యుబ్, సురేష్,మహిళా నాయకులు ఉమా ,విజయమ్మ,యాస్మిన్, మమత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవరోజు కార్మికులకు మద్దతుగా బిజెపి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ దిగిరాని యాజమాన్యం

*- కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు కదిలేది లేదని హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్*





**ఉప్పల్,డిసెంబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** నాచారం పారిశ్రామిక వాడలోని షాహి ఎక్సపోర్ట్స్ సంస్థ మహిళా కార్మికుల నీరసనదీక్ష 2వ రోజు కొనసాగుతున్న దిగిరాని యాజమాన్యం.కార్మికులకు మద్దతుగా దీక్షలో కొనసాగుతున్న ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ దీక్షలో కొనసాగుతున్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ యాజమాన్యం దిగివచ్చి ఎన్నో ఏళ్లుగా ఇదే సంస్థ లో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకు ఇక్కడినుండి కదిలేది లేదని, యాజమాన్యాన్ని వదిలేది లే%ు%ని హెచ్చరించారు. 2000 మంది మహిళా కార్మికులు రోడ్డు పైన రెండు రోజులుగా కూర్చొని ఉన్న చలించని యజమాన్య మొండి వైఖరిని తీవ్రంగా ఖండిచారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ , బాలచందర్, శ్రీనివాస శర్మ, రవీంద్ర సాగర్, వెంకటేష్,తెలంగాణ సంపత్ సత్యం,రాజిరెడ్డి, చెంద్రమౌళి,అపర్ణ గౌడ్, మంజులవాణి మరియు బిజెపి ఉప్పల్ నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైపస్ నివారణ నియంత్రణలపై అవగాహన: డాక్టర్ నిఖిత





**నమస్తే హైదరాబాద్):** గోకవరం మండలం జి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. నిఖిత సమక్షంలో ఈస్ట్ గోదావరి జిల్లా స్క్రబ్ టైఫస్ నివారణ, నియంత్రణ చర్యలలో భాగంగా జిల్లా స్థాయి రాపిడ్ రెస్పాన్స్ టీమ్ (%==ు%) అయిన నిపుణులైన స్పెషలిస్ట్ వైద్యులు గోకవరం మండలాన్ని సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా ప్రజలకు, గ్రామ పంచాయతీ రాజ్ విభాగం, వ్యవసాయ శాఖ, పశువైద్య శాఖ మరియు ఇతర శాఖల సిబ్బందికి స్క్రబ్ టైఫస్ పై అవగాహన కల్పించారు. మరియు గోకవరం-1సచివాలయ పరిధిలో రమన్నాదొర వీధి నందు వైద్య సిబ్బంది చేయుచున్న ఫీవర్ సర్వేలెన్స్ తనిఖీ చేసి పరిసరాలు పరిశీలించారు.స్క్రబ్ టైఫస్ వ్యాధి కారణాలు,లక్షణాలు,ఎలా వ్యాప్తి చెందుతుంది,పారిశుభ్రతా చర్యలు,నివారణా చర్యలు,కీటకాల నియంత్రణ,వ్యాధి సంభవించినప్పుడు తక్షణ చికిత్స,గ్రామీణ ప్రాంతాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలుఅనే విషయాలపై ప్రజలకు వివరణాత్మకంగా తెలియజేశారు. అలాగే పంట పొలాల్లో పని చేసే రైతులు, గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. పశువుల కొట్టాలు, చెత్త పేరుకుపోయే ప్రదేశాలు, మలిన నీటి నిల్వల వద్ద పరిశుభ్రత చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాల్సిందిగా సూచించారు.మండలం లోని వివిధసంబంధిత శాఖలతో కలిసిగ్రామాలలో వెక్టార్ కంట్రోల్ చర్యలు,ఐ.ఈ. సి కార్యక్రమాలు,ఫీవర్ సర్వేలు,ఆస్పత్రుల్లో నమూనాల సేకరణ, తక్షణ చికిత్స అందుబాటులో ఉంచడంవంటి చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో "ఆర్.ఆర్.టి" నిపుణుల బృందం, స్పెషలిస్ట్ డాక్టర్ డా. దుర్గాప్రసాద్, ఎల్. ఎస్. ఎస్ టి. పి. శాస్త్రి జిల్లా సర్వేలెన్స్ అధికారి డా. రాజీవ్ హెల్త్ సూపర్ వైజర్స్ కె. సురేష్ బాబు, టి. శ్రీనివాస్, మాజీ ఎమ్. పి. టి. సి. సభ్యులు పులపర్తి బుజ్జి, స్థానిక వైద్యాధికారి నిఖిత, ఎమ్. ఎల్. హెచ్. పి రమ్య, ఏ. యెం. ఎమ్. వెంకట లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ లు నాగేశ్వరావు, పవన్, రమణ, శ్రీను, మరియు పంచాయతీ రాజ్, (సచివాలయం)వ్యవసాయ, మరియు పశువైద్య శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వ్యాపార ప్రారంభోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా





**నమస్తే హైదరాబాద్):** రాజుపాలెం మండలం కొండమోడు వీరమ్మ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్‌లో అత్యంత అరుదైన ఈఎన్టీ శస్త్రచికిత్సలు





**నమస్తే హైదరాబాద్ :** 89 ఏళ్ల వృద్ధురాలికి విజయవంతంగా థైరాయిడ్ సర్జరీ- హైరిస్క్ కేసులో అత్యంత చాకచక్యంగా సర్జరీ నిర్వహణ- ఈ ప్రాంతంలో మొట్టమొదటిసారిగా అత్యంత సంక్లిష్టమైన స్కల్ బేస్ డిఫెక్ట్ రిపైర్- పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ ఈఎన్టీ విభాగంలో ప్రపంచ శ్రేణి చికిత్సలు

-డాక్టర్ పవన్ కుమార్ బృందాన్ని అభినందించిన హాస్పిటల్ ఎండీ డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు, సీఈవో డాక్టర్ ఆకాశ్ పల్లెం- ?ప్రతి మంగళవారం ఉచితంగా ఈఎన్టీ ఓపీ సేవలు

పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ ఈఎన్టీ విభాగంలో ఇటీవల పలు అరుదైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. మహానగరాల్లోని అతిపెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్ లో మాత్రమే నిర్వహించగలిగే ఈ శస్త్రచికిత్సలను పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ ఈఎన్టీ సర్జన్ డాక్టర్ పవన్ కుమార్ విజయవంతంగా పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో సూర్యారావుపేటలోని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్‌లో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రఖ్యాత కార్డియాలజిస్ట్ డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు, హాస్పిటల్ సీఈవో డాక్టర్ ఆకాశ్ పల్లెం మాట్లాడుతూ.. సామాన్య ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందించాలనే లక్ష్యంతో తమ హాస్పిటల్లో ఈఎన్టీ విభాగాన్ని ప్రారంభించామని అన్నారు. ?ప్రతి మంగళవారం ఉచితంగా ఈఎన్టీ ఓపీ సేవలను అందిస్తున్నామని ప్రకటించారు. ఈఎన్టీ సర్జన్ డాక్టర్ పవన్ కుమార్ నేతృత్వంలో అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. మెట్రోపాలిటన్ నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో ప్రపంచ శ్రేణి చికిత్సలను అందిస్తున్న డాక్టర్ పవన్ కుమార్ బృందాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం, ప్రముఖ ఈఎన్టీ శస్త్రచికిత్సా నిపుణులు డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. పెద్దేశ్వర్ హెల్త్ సెంటర్ ఈఎన్టీ విభాగం ద్వారా గడచిన ఆరునెలల కాలంలో 200 పైగా శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించామని అన్నారు. వాటిలో కొన్ని అత్యంత అరుదైన, అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు ఉన్నాయని వెల్లడించారు. ఛాతీ భాగంలో గుండె వరకు థైరాయిడ్ వ్యాపించిపోయిన 89 ఏళ్ల ఓ వృద్ధురాలికి శస్త్రచికిత్స నిర్వహించామని తెలిపారు. హైదరాబాద్ లోని పలు పెద్ద హాస్పిటల్ తో పాటు, నగరంలోని పలు ఆసుపత్రుల్లో ఈ కేసులో చికిత్స చేయడానికి నిరాకరించిన నేపథ్యంలో.. సదరు కేసును చాలెంజింగ్ గా తీసుకుని అత్యంత క్లిష్టమైన సర్జరీ నిర్వహించామని చెప్పారు. ఛాతీ భాగం ఓపెన్ చెయ్యకుండా శస్త్రచికిత్స పూర్తి చేసి, ఏ విధమైన చికిత్సానంతర సమస్యలు తలెత్తకుండా పేషెంట్ మూడు రోజుల్లోనే కోలుకునేలా చేశామని వివరించారు. మరో కేసులో.. స్కల్ బేస్ డిఫెక్ట్ రిపైర్ సర్జరీ చేశామని చెప్పారు. పేషెంటుకు అసాధారణ రీతిలో ఒక సెంటీమీటర్ డిఫెక్ట్ ఉండటంతో బ్రెయిన్ ఫ్లూయిడ్ లీకవుతోందని.. మామూలుగా నాలుగైదు మిల్లీమీటర్ల వరకు మాత్రమే డిఫెక్ట్ ఉంటుందని, ఈ కేసులో ఒక సెంటీమీటర్ వరకు డిఫెక్ట్ ఉండటంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటుందని, బ్రెయిన్ ఫ్లూయిడ్ ముక్కు వరకు వ్యాపించిపోయిందని అన్నారు. ఈ తరహా హైరిస్క్ కేసులో అత్యంత ఆధునికంగా ఎండోస్కోపీ విధానంలో సర్జరీ చేసి, సమస్యను పరిష్కరించామని తెలిపారు. ఈ తరహా సర్జరీ ఈ ప్రాంతంలో ఇదే మొట్టమొదటిదని తెలియజేశారు. ఈ తరహా అత్యంత అరుదైన, అత్యంత క్లిష్టమైన అనేక కేసుల్లో విజయవంతంగా చికిత్సలందిస్తున్నామని డాక్టర్ పవన్ కుమార్ పేర్కొన్నారు. పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ ఈఎన్టీ విభాగంలో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ సదుపాయాలతో ప్రపంచ శ్రేణి చికిత్సలు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు....

# స్క్రబ్ టైఫస‌పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

**జాతీయ స్థాయి నిపుణులతో ఏర్పాటుకు నిర్ణయం**

**వ్యాధిని పూర్తిగా నివారించేందుకు తక్షణ చర్యలు**

**సీజనల్ వ్యాధుల నివారణకు కలిసి పనిచేయాలి**

**అత్యవసర సమావేశంలో సీఎం ఆదేశాలు**



**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, ఆకివీడు రూరల్, డిసెంబరు 9 స్క్రబ్ టైఫస‌పై అధ్యయనం చేసేందుకు, భవిష్యత్‌లో దీన్ని పూర్తిగా నివారించేందుకు జాతీయ స్థాయి వైద్య నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ఆరోగ్యశాఖ అధికారులతో ఆయన అత్యవసర సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ తీవ్రత, బాధితులకు అందుతున్న వైద్యసాయంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... స్క్రబ్ టైఫస్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. జాతీయ స్థాయి నిపుణులతో ఏర్పాటు చేసే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఇచ్చే నివేదికను అమలు చేయడంతో పాటు వ్యాధిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులను సున్నా స్థాయికి తీసుకురావాలన్నారు. సమాజంలో అతిపెద్ద జబ్బు అపరిశుభ్రతే అని, దీన్ని మార్చగలిగితే అనేక వ్యాధులను దూరం చేయవచ్చని అన్నారు. మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటి వ్యాధుల నివారణకు మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా.. రాష్ట్రంలో ఈ ఏడాది 1,592 మంది స్క్రబ్ టైఫస్ బారినపడ్డారని, అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 420 కేసులు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. అయితే ఈ వ్యాధి కారణంగానే ప్రాణాలు పోతున్నట్లు ఇప్పటివరకూ నిర్ధారణ కాలేదని చెప్పారు. చనిపోయిన 9 మంది మృతికి కారణం ఏమిటో పరిశీలన చేస్తున్నామన్నారు.

ఇతర ఆరోగ్య సమస్యలు, వివిధ అవయవాల వైఫల్యం కారణంగా ఆ తొమ్మిది మంది మరణించినట్లు వివరించారు. మరోవైపు స్క్రబ్ టైఫస్ బారినపడకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత ప్రచారం చేస్తున్నామని, వ్యాధి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో స్క్రబ్ టైఫస్ ప్రభావం ఉందని, ఈ కేసుల్లో ఏపీ 8వ స్థానంలో ఉందని తెలిపారు. తమిళనాడు, ఒడిసాల్లో 7 వేల చొప్పున కేసులున్నాయని వివరించారు. రాష్ట్రంలో గతేడాది తీసుకున్న ముందస్తు చర్యల వల్ల సీజనల్ వ్యాధులు 48 శాతం మేర తగ్గినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాది రాష్ట్రంలో 5,555 డెంగీ కేసులు నమోదు కాగా ఈ ఏడాది 2,452 కేసులే నమోదయ్యాయని చెప్పారు. సమీక్షలో ఆరోగ్యశాఖ సెక్రటరీ సౌరబ్ గౌర్, కమిషనర్ వీరపాండియన్, ట్రస్ట్ సీఈవో దినేష్ కుమార్, ఎండీ గిరీశా ఇతర అధికారులు పాల్గొన్నారు.

**పశ్చిమలో యువకుడికి స్క్రబ్ టైఫస్**

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు మండలంలో ఓ యువకుడికి స్క్రబ్‌టైఫస్ పాజిటివ్ వచ్చింది. ఇటీవల కాలికి మచ్చలు రావడంతో ఆ యువకుడు వైద్యులను సంప్రదించాడు. ఐదు రోజుల క్రితం ఆయనకు ఎలీజా పరీక్ష నిర్వహించగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ వచ్చింది. అయినప్పటికీ ఆ యువకుడిలో వ్యాధి లక్షణాలు లేవు. జిల్లా వైద్యాధికారి గీతాబాయి శనివారం యువకుడి పూర్తి వివరాలు సేకరించి.. అప్రమత్తంగా ఉండాలని, వైద్యులు నిరంతరం పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. ప్రస్తుతం ఆ యువకుడి ఆరోగ్యం నిలకడగా ఉండడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# నేటి నుంచి టెట్ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా 133 కేంద్రాల ఏర్పాటు

**2.71 లక్షల మందికి పైగా అభ్యర్థులు**

**రాష్ట్రానికి 8 మంది కొత్త ఐఏఎస్‌లు**

**కేటాయించిన కేంద్ర ప్రభుత్వం**

**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు 9: ప్రజారోగ్య రంగంలో ఏడాదిన్నరలోనే కొంత మార్పు తీసుకురాగలిగామని, కానీ.. చేయాల్సింది ఇంకా ఉందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనంలో ఆరోగ్యశాఖ విభాగాధిపతులతో మంగళవారం ఆయన 3 గంటల పాటు సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయిన సందర్భంగా ఆరోగ్యశాఖ పనితీరు, ఫలితాలను సమీక్షించారు. వైద్యులు, ఇతర సిబ్బంది బాధ్యతతో, జవాబుదారీతనంతో ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని కోరారు. దీనికి విభాగాధిపతులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఇటీవల కొందరు ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్య ధోరణిపై వచ్చిన వార్తల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్లు చేసి బ్లేడ్లు దేహాల్లోనే వదిలేయడం, రోగులకు సరిపడని ఇంజక్షన్లు ఇవ్వడం, గంటల తరబడి వారిని పట్టించుకోకపోవడం, రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించడం వంటి ధోరణిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వాస్పత్రులపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుందని, ఇవి పునరావృతం కాకూడదని హెచ్చరించారు. డీఎంహెచ్‌వోలు, డీసీహెచ్ఎస్‌ల పనితీరును మంత్రి ఆక్షేపించారు. తమ బాధ్యతల పట్ల అవగాహన లేనట్లు వ్యవహరిస్తున్నారని, దీనికి అడ్డుకట్ట వేయాలని డీహెచ్‌ను ఆదేశించారు. జీజీహెచ్‌ల సూపరింటెండెంట్లు, అడ్మినిస్ట్రేటర్ల మధ్య సమన్వయ లోపం ఉండకూడదన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న స్క్రబ్ టైఫస్ కేసుల గురించీ మంత్రి ఆరా తీశారు. స్క్రబ్ టైఫ్ నివారణ, చికిత్స పద్ధతులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

# గోదారి వరద ప్రభావిత జిల్లాలకు అదనపు నిధులు

అమరావతి, డిసెంబరు 9 గోదావరి వరద ప్రభావిత జిల్లాలకు ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేసింది. ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరులో వరద ప్రభావానికి గురైన అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, ఏలూరు, కోనసీమ జిల్లాలకు రూ.12,85, 93,273 మంజూరు చేసింది. ఇందులో నిత్యావసర వస్తువుల పంపిణీకి రూ.4,93,46,273, కుటుంబానికి రూ.3వేలు చొప్పున ప్రత్యేక నగదు సాయం కింద రూ.7,61,37,000, దెబ్బతిన్న గృహాలకు రూ.31,10,000 కేటాయించింది. అల్లూరి జిల్లాకు రూ.12,04,89, 235, తూర్పు గోదావరికి రూ.8,83,890, ఏలూరు జిల్లాకు రూ.69,74,148, కోనసీమకు రూ.2,46,000 మంజూరు చేసింది. ఈ మేరకు విపత్తుల నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులుజారీ చేశారు.



# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి..



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని పలుకూరును సిఐ అన్వర్ భాషా, రూరల్ ఎస్ ఐ మహేందర్ సందర్శించి గ్రామ ప్రజలకు రోడ్ ప్రమాదాలను జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, మత్తు పదార్థాల వినియోగం వల్ల వచ్చే దుష్ప్రభావాల గురించి తెలియజేశారు. ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి, జూదం ఇతర సామాజిక దురాచారాల గురించి వివరించారు.సీసీ కెమెరాలను ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలుకూరు గ్రామ పెద్దలు అయిన బొద్దులూరి కొండలరావు, కునం సుబ్బారెడ్డి, చెంబేటి శ్రీను, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలాగైనా.. కొట్టేద్దాం!

**నంద్యాల విజయ డెయిరీలో తారస్థాయికి చేరిన అక్రమాలు**

**35 ఎకరాల ఆస్తి అన్యాక్రాంతం?**

**వైసీపీ నేతలతో కుమ్మక్కయిన ఏపీ సహకార శాఖ అధికారులు**

**ఆ భూములు సర్కారువి కావంటూ సహకార అధికారి లేఖ.. దుమారం**

**దీని ఆధారంగా విక్రయానికి పావులు**

**ఇప్పటికే ఒప్పందాలు: టీడీపీ నేతలు**

**ప్రభుత్వానికి ఫిర్యాదుల వెల్లువ**



**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు 9 ఉమ్మడి ఏపీలో పాడి రైతుల కోసం 1974లో రాష్ట్ర ప్రభుత్వం 'డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్'ను ఏర్పాటు చేసింది. ఈ కార్పొరేషన్ రైతుల నుంచి పాలు సేకరించి, విక్రయించేది. ఆ తర్వాత కార్పొరేషన్ స్థానంలో 1981లో ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్(ఏపీడీడీసీఎఫ్)ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ 'విజయ బ్రాండ్' పేరుతో పాల ఉత్పత్తులు విక్రయిస్తోంది. ఈ సంస్థ ఏర్పడిన తర్వాత అంతకు ముందున్న కార్పొరేషన్ ఉద్యోగులను, రాష్ట్రం నలుమూలల వివిధ సహకార సంస్థల కింద ఉన్న ప్రభుత్వ ఆస్తులను ఏపీడీడీసీఎఫ్‌కు బదలాయిస్తూ 1985, జనవరి 31న జీవో 67ని ఇచ్చింది. ఆయా సంస్థలు తమ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులను ఏపీడీడీసీఎఫకు బదలాయించి, లీజు ప్రాతిపదికన ఏడాదికి రూ.1000 చెల్లించాలని జీవోలో స్పష్టం చేశారు. ఆ తర్వాత 1995లో ఏపీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ అమల్లోకి వచ్చింది.

ఈ చట్టం ముఖ్య ఉద్దేశం సహకార సంఘాలకు స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వడం. ఈ చట్టం కిందకు మారాలంటే అప్పటి వరకు ఆయా సహకార సంస్థల కింద ఉన్న ఆస్తులను వాటిని లీజుకు ఇచ్చిన ఏపీడీడీసీఎఫ్‌కు అప్పగించేయాలని నిబంధన విధించింది. ఈ మేరకు నంద్యాలలోని కర్నూలు జిల్లా సహకార సంఘం తమ పరిధిలోని ఆస్తులను ఏపీడీడీసీఎఫ్‌కు అప్పగించేసి, ఆమేరకు ఎంవోయూ చేసుకుని మాక్స్ చట్టం కిందకు మారాలి. కానీ, ఎంవోయూ చేసుకోకుండానే కర్నూలు జిల్లా పాడి రైతుల సహకార సంస్థ మ్యాక్స్ చట్టం పరిధిలోకి రావడం.. కర్నూలు డిస్ట్రిక్ట్ మిల్క్ ప్రొడ్యూసర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్(కేడీఎంపీసీయూఎల్-నంద్యాల విజయ డైరీ)గా పేరు మార్చుకోవడం జరిగిపోయాయి. ఇప్పటి వరకు కూడా ఎంవోయూ చేసుకోకుండానే కర్నూలు విజయ డైరీ మ్యాక్స్ చట్టం పరిధిలో కొనసాగుతోంది. ఎంవోయూ చేసుకోకపోవడం వల్ల కర్నూలు విజయ డెయిరీ పరిధిలోని ఆస్తులన్నీ నిబంధనల ప్రకారం ఏపీడీడీసీఎఫకు చెందుతాయి. అంటే అవన్నీ ప్రభుత్వ ఆస్తులే.

వైసీపీ హయాంలో.. 2020లో వైసీపీ హయాంలో డెయిరీ పాలకవర్గం ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశగా పావులు కదపడం ప్రారంభించింది. 2020 నాటికి రూ.25 కోట్లు ఉన్న అప్పులు 2025 నాటికి రూ.100 కోట్లకు చేరాయి. మరోవైపు టర్నోవర్ రూ.100 కోట్ల నుంచి సుమారు రూ.300 కోట్లకు చేరింది. అయితే పాలకవర్గం చూపుతున్న టర్నోవర్ వాస్తవం కాదని కేవలం అప్పుల కోసమే టర్నోవర్‌ను ఎక్కువ చేసి చూపుతున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు అప్పుల ముసుగులో డెయిరీ ఆస్తులను విక్రయించాలన్న ఉద్దేశంతో పాలకవర్గం పావులు కదపడం ప్రారంభించింది. ఈ డెయిరీకి నంద్యాలలో 30, కర్నూలులో 5 ఎకరాలు ఉన్నాయి. వీటి ఖరీదు సుమారు రూ.300 కోట్ల పైచిలుకు ఉంటుంది. డీసీవో లేఖపై అనుమానం డెయిరీ ఆస్తులను అన్యాక్రాంతం చేయాలంటే ముందుగా అవి ప్రభుత్వ ఆస్తులు కాదు, తమకే చెందుతాయని నిరూపించుకోవాలి. ఈ ఉద్దేశంతో 2023, జూలైలో డెయిరీ యాజమాన్యం జిల్లా సహకార అధికారి(డీసీవో)కి ఓ లేఖ రాసింది. కర్నూలు డెయిరీ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు ఏమైనా ఉన్నాయా? అని ఆ లేఖలో కోరింది. దీనికి డీసీవో సమాధానమిస్తూ.. కర్నూలు డెయిరీ పరిధిలో ఎలాంటి ప్రభుత్వ ఆస్తులు లేవని లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అయితే, అప్పట్లో వైసీపీ అధికారంలో ఉండడంతో డీసీవోపై ఒత్తిడి తెచ్చి ఈ లేఖ తెచ్చుకున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇదిలావుంటే, డీసీవో ఇచ్చిన లేఖ ఆధారంగా కర్నూలు విజయ డెయిరీ యాజమాన్యం ఇప్పటికే ఆస్తులను విక్రయించేందుకు ప్రైవేటు వ్యక్తులతో ఒప్పందాలు చేసుకుందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు పాలకవర్గం అవినీతి, అక్రమాలపైన, ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేసే ప్రయత్నాలపై ప్రభుత్వానికి కూడా ఫిర్యాదులు అందాయి.

# సినిమా



## అఖండ 2 రిలీజ్ డేట్ చెప్పిన మేకర్స్..

నందమూరి అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు అఖండ మేకర్స్. ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అఖండ 2 సినిమా విడుదల తేదీని ప్రకటించారు. ముందు నుంచి వినిపిస్తున్న టాక్ ప్రకారమే ఈ చిత్రాన్ని డిసెంబర్ 12న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. తాజాగా ఈ విషయాన్ని తెలియజేస్తూ ట్విట్టర్ వేదికగా సరికొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 'అఖండ 2' విడుదలపై నెలకొన్న సందిగ్ధతలు తొలగిపోయాయి. నిజానికి ఈ చిత్రం డిసెంబర్ 5న పాన్ ఇండియా రీలీజ్ కావాల్సి ఉండగా, ఫైనాన్స్ సమస్యల కారణంగా చివరి నిమిషంలో వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీంతో ఎన్నో ఆశలతో థియేటర్లకు చేరుకున్న అభిమానులు వెనుదిరిగారు. ఇక ఇప్పుడు ఈ సినిమా ఫైనాన్సియల్ సమస్యలు తగ్గడంతో ఈ చిత్రాన్ని డిసెంబర్ 12నే కొత్త రిలీజ్ డేట్‌గా ప్రకటించారు.బాలకృష్ణ-బోయపాటి శ్రీను కాంబో సింహా, లెజెండ్, అఖండతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్లను అందించింది. వారి నాల్గవ కొలాబరేషన్ వస్తున్న సినిమా కావడం, ముఖ్యంగా బాలకృష్ణ వరుసగా నాలుగు హిట్లను సాధించడంతో అఖండ2 పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ప్రతి ప్రమోషనల్ కంటెంట్ మరింత బజ్ పెంచింది. సనాతన హైందవ ధర్మం బ్యాక్ డ్రాప్ లో వస్తున్న ఈ చిత్రం మాస్, యాక్షన్, డివైన్ ఎలిమెంట్స్ తో గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది.హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలతో పాటు, ఈ చిత్రంలో అద్భుతమైన ఎమోషన్స్ ఉండబోతున్నాయి, ముఖ్యంగా కథనాన్ని నడిపించే మనసుని హత్తుకునే మదర్ సెంటిమెంట్ ప్రేక్షకులకు మంచి ఎమోషన్ అందించబోతుంది. ప్రేక్షకులు బాలకృష్ణను మూడు విభిన్న గెటప్‌లలో చూడబోతున్నారు, ఇది మరింత ఉత్సాహాన్ని జోడిస్తోంది. ఎస్ థమన్ సంగీతం మరో మెయిన్ హైలైట్, ఇది సినిమా ఎనర్జీ, గ్రాండియర్ ని పెంచుతుంది. సంయుక్త కథానాయికగా నటించగా, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.





## జస్ట్ నీళ్లేగా అనుకునేరు..

భారతదేశంలో డయాబెటిస్ ప్రమాదకర స్థాయికి చేరుకుంది.. మధుమేహం రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. డయాబెటిస్ నిర్వహణలో ఆహార మార్పులు, జీవనశైలి మార్పులు, క్రమం తప్పకుండా వ్యాయామం చాలా ముఖ్యమైనవి.. డయాబెటిస్ వ్యాధి పెరుగుతున్న నేపథ్యంలో ఈ పరిస్థితిని నిర్వహించడానికి సమర్థవంతమైన మార్గాలను అనుసరించడం చాలా ముఖ్యం.. వాస్తవానికి డయాబెటిస్ దీర్ఘకాలిక వ్యాధి.. ఇది నయం కాదు.. కానీ.. ఆహార ఎంపికలు, మందుల కలయిక ద్వారా దాని ప్రభావాన్ని తగ్గించవచ్చు. అయితే.. డయాబెటిస్‌ను నియంత్రించడంలో బార్లీ నీరు అద్భుతంగా ఉంటుంది. డయాబెటిస్ కు ఒక సహజ నివారణ బార్లీ నీరు.. అని దీనిని దినచర్యలో చేర్చుకోవడం ద్వారా ఎన్నో సమస్యలను నివారించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బార్లీ నీటిలోని పోషకాలు ప్రాణాంతక వ్యాధులతో పోరాడటానికి సహాయపడతాయి.. బార్లీ నీరు.. ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులకు బార్లీ నీరు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. బార్లీ కరిగే ఫైబర్ పవర్‌హౌస్.. ఇది గ్లూకోజ్ శోషణను నెమ్మదింపజేసే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందింది. ఈ లక్షణం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో అమూల్యమైనదిగా నిరూపించబడింది. తక్కువ గ్లైసెమిక్ సూచిక కూడా డయాబెటిక్ వ్యక్తులకు బార్లీ నీటిని అద్భుతమైన ఎంపికగా చేస్తుంది.

చక్కెర స్థాయిలు పెరగకుండా నియంత్రణలో ఉంచుతుంది: బార్లీ నీరు తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలలో వేగంగా పెరుగుదలను నివారిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారిలో స్థిరమైన గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి ఈ లక్షణం ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది.బరువు నియంత్రణ: బార్లీ నీటిలో గణనీయమైన మొత్తంలో ఉన్న ఫైబర్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. ఇది డయాబెటిక్ రోగులకు కీలకమైన అంశం. డయాబెటిస్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం చాలా అవసరం..

గుండెకు మేలు చేస్తుంది: బార్లీ నీటిలో ఉండే ఫైబర్ కంటెంట్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో పాత్ర పోషిస్తుంది.. ఇది ఆరోగ్యకరమైన గుండెకు దోహదం చేస్తుంది. ఇది ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యల ప్రమాదం ఎక్కువగా ఉన్న డయాబెటిక్ రోగులకు మేలు చేస్తుంది..

మెరుగైన జీర్ణక్రియ: బార్లీ నీటి వినియోగం మెరుగైన జీర్ణక్రియతో ముడిపడి ఉంటుంది.. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ప్రయోజనకరమైన అంశం. సమర్థవంతమైన జీర్ణక్రియ మొత్తం ఆరోగ్యానికి సహాయపడుతుంది.. మెరుగైన రక్తంలో చక్కెర నియంత్రణకు దోహదం చేస్తుంది.

ఇన్సులిన్ సున్నితత్వం: బార్లీ నీరు ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతుందని పరిశోధన సూచిస్తుంది.. గ్లూకోజ్‌ను మరింత సమర్థవంతంగా గ్రహించడంలో కణాలకు సహాయపడుతుంది. ఈ లక్షణం ముఖ్యంగా ఇన్సులిన్ సంబంధిత సవాళ్లను ఎదుర్కొనే డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు విలువైనది.

ఆక్సీకరణ నష్టం నుండి రక్షణ: బార్లీ నీటిలో విటమిన్ సి %-% సెలీనియం వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి పెరిగిన చక్కెర స్థాయిలతో సంబంధం ఉన్న ఆక్సీకరణ నష్టం నుండి రక్షణను అందిస్తాయి. ఈ రక్షణ ప్రభావం మొత్తం ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది.

డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు బార్లీ నీరు సహజ అమృతంలా పనిచేస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం నుండి గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం వరకు దాని బహుముఖ ప్రయోజనాలు.. ఎన్నో సమస్యలను నివారించేలా చేస్తాయి..

బార్లీ నీరు ఎలా తయారు చేయాలంటే..

ముందుగా బార్లీ గింజలు లేదా బార్లీ పొడిని తీసుకోండి.. వాటిని నానబెట్టడం లేదా.. నీటిలో వేసి మరిగించండి. బాగా మరిగించి చల్లార్చిన తర్వాత తాగండి.. ఉదయాన్నే తాగితే చాలా మంచిది.



## తప్పక ట్రై చేయండి..

ఎన్నో రకాల ఆకుకూరల్లో ఎర్రతోట కూర కూడా ఒకటి. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు చెక్ పెడుతుంది. వారంలో రెండు సార్లు ఎర్ర తోటకూర తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. వారంలో ఒక్కసారైనా ఎర్ర తోటకూర తింటే మీ శరీరంలో కలిగే మార్పులు మీరు ఊహించలేరు అంటున్నారు పోషకాహార నిపుణులు. ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఎర్రతోట కూరలో విటమిన్ ఎ, సి, ఇ, బి, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్స్, ఫైరర్, ప్రోటీన్‌లు పుష్కలం. ఇది ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది.ఎర్ర తోటకూర జీర్ణ సమస్యలను సులభతరం చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను, మలబద్ధకం,గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం చేయడానికి సహాయపడుతుంది. ఎర్రతోట కూర తినడం వలన పేగు ఆరోగ్యంతో పాటు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. అధిక రక్తపోటుతో బాధపడే వారు ఎర్ర తోట కూర తింటే మంచిది. కంటి ఆరోగ్యానికి ఎర్ర తోటకూర చాలా మంచిది. కంటి చూపు, కంటి,చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి ఎర్ర తోటకూర ఎంతగానో ఉపయోగపడుతుంది.

## బుమ్రా సత్తా, క్రికెట్ చరిత్రలో కొత్త మైలురాయి

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా క్రికెట్ చరిత్రలో మరో రికార్డ్ సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 100 వికెట్లు సాధిస్తూ, మూడు ఫార్మాట్లలో 100 వికెట్లు సంపాదించిన తొలి భారత బౌలర్‌గా నిలిచాడు.సౌతాఫ్రికాతో కటక్ వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో బుమ్రా ఈ ఘనతను అందుకున్నాడు. డేంజరస్ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్(22)ను క్యాచ్ ఔట్ చేసి, టీ20లో 100 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు.ఇప్పటికే బుమ్రా టెస్టుల్లో 234 వికెట్లు, వన్డేల్లో 149 వికెట్లు సాధించుకున్నారు. దీనివల్ల మూడు ఫార్మాట్లలో 100 వికెట్లు సాధించిన ఐదవ ప్లేయర్‌గా, లసిత్ మలింగ, షకిబ్ అల్-హసన్, టీమ్ సౌథీ, షాహిన్ అఫ్రిది తరువాత రికార్డులో చోటు చేసుకున్నాడు. భారత్ తరపున ఈ ఘనత సాధించిన రెండో బౌలర్‌గా బుమ్రా నిలిచాడు, ఆ స్థానంలో అర్ష్‌దీప్ సింగ్(105 వికెట్లు) ఉన్నారు.మ్యాచ్ ఫలితాల విషయానికి వస్తే, టీమిండియా 101 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా (28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 59 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి (3/31) మూడు వికెట్లు తీయగా, లుతో సిపమ్లా (2/38) రెండు వికెట్లు పడగొట్టాడు. డోనోవన్ ఫెర్రెరియా ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు.తదుపరి ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా కేవలం 12.3 ఓవర్లలో 74 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. డెవాల్డ్ బ్రెవిస్ (14 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 22) మాత్రమే టాప్ స్కోరర్‌గా నిలిచాడు, మిగతా బ్యాటర్లు నిరాశపరిచారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ (2/14), బుమ్రా (2/17), వరుణ్ చక్రవర్తి (2/19), అక్షర్ పటేల్ (2/7) ఇద్దరు వికెట్లు పడగొట్టగా, హార్దిక్ పాండ్యా మరియు శివమ్ దూబే ఒక్క వికెట్? సాధించారు.



## ఒక చిన్న లోపం, ఓడిపోవడానికి కారణం: సౌతాఫ్రికా కెప్టెన్ వ్యాఖ్యలు

సౌతాఫ్రికా టీ20 కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ వ్యాఖ్యల ప్రకారం, బ్యాటింగ్ విఫలమవడం వారి ఘోర ఓటమికి ప్రధాన కారణమని అన్నారు. బౌలింగ్, ఫీల్డింగ్‌లో మంచి ప్రదర్శన చూపినప్పటికీ, బ్యాటింగ్‌లో స్థాయికి తగ్గగా ఆడలేకపోవడం వారి నష్టాన్ని తీరుస్తుందని అంగీకరించారు.కటక్ వేదికలో మంగళవారం జరిగిన తొలి టీ20లో భారత్ 101 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. 176 పరుగుల లక్ష్యాన్ని 74 పరుగుల్లోనే సౌతాఫ్రికా కోల్పోయింది.మార్క్రమ్ మాట్లాడుతూ, "మేము బౌలింగ్, ఫీల్డింగ్‌లో బాగా ఆడినప్పటికీ, బ్యాటింగ్‌లో స్థిరంగా ప్రదర్శించలేకపోయాం. మ్యాచ్ ప్రారంభంలో మెరుగ్గా ఆరంభించాము. లక్ష్యాన్ని సాధించామని భావించాం, కానీ బ్యాటింగ్‌లో రాణించలేకపోవడం మా ఓటమికి కారణమైంది" అన్నారు.అతను జోడించారు, "టీవీ20 ఫార్మాట్‌లో ఒక మ్యాచ్‌లో పరిస్థితులు మలుపు తిప్పడం సర్వసాధారణం. అయితే తొలి మ్యాచ్‌లోనే ఇలా జరగడం నిరాశ కలిగిస్తుంది. ఈ మ్యాచ్ మరిచి, వచ్చే మ్యాచ్‌లో ఫోకస్ పెట్టాలి. రెండు రోజుల్లోనే మాకు మరో మ్యాచ్ ఉంది, పిచ్ స్టిక్కీగా ఉంది. 175 పరుగుల లక్ష్యాన్ని మేము ఛేదించాల్సి ఉంది, కానీ బ్యాటింగ్‌లో స్థిరత్వం చూపలేకపోయాం."మార్క్రమ్ మాట్లాడుతూ, "ఈ రోజుల్లో భాగస్వామ్యాలు సులభంగా నెలకొనడం, వికెట్లు కోల్పోకుండా ఉండడం, స్థిరమైన ఆడకం, మూమెంటమ్ నిలిపివేయడం వంటి అంశాలు ఓటమికి దారితీశాయి. తప్పిదాలపై మేం చర్చిస్తాము, కానీ ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు" అని తెలిపారు.మ్యాచ్‌లో ముందు బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 175 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్యా 28 బంతుల్లో 59 నాటౌటు రన్‌లతో, 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో ప్రదర్శన చూపాడు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి 3/31, లుతో సిపమ్లా 2/38 వికెట్లు తీశారు.సౌతాఫ్రికా బ్యాటింగ్ పరంగా 12.3 ఓవర్లలో 74 పరుగుల్లోనే కుప్పకూలింది. డెవాల్డ్ బ్రెవిస్ 14 బంతుల్లో 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 2/14, జస్ప్రీత్ బుమ్రా 2/17, వరుణ్ చక్రవర్తి 2/19, అక్షర్ పటేల్ 2/7 వికెట్లు పడగొట్టారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే కూడా ఒక్కొక్క వికెట్ పొందారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..